క్లుప్తంగా

సైఫన్ శ్లాబ్‌కు పగుళ్లు

దెందులూరు: దెందులూరు– అలుగులగూడెం గ్రామాల మధ్యలో ఉన్న సైఫన్ పక్కన లోడుతో భారీ వాహనాలు వెళ్లాయి. దీంతో శ్లాబ్ సామర్థ్యం చాలక పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. డ్రెయిన్ల ఏఈ సుబ్రహ్మణ్యం సమస్యను గుర్తించి ఇసుక బస్తాలను శ్లాబ్‌పై తాత్కాలికంగా వేయించి ప్రయాణానికి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజేతగా వేంగి వారియర్స్



క్రికెట్ టోర్నమెంట్ విజేత వేంగి వారియర్స్‌కు షీల్డ్ అందిస్తున్న గారపాటి చౌదరి

పెదవేగి : పెదవేగి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ (పీపీఎల్)లో పెదవేగి వేంగి వారియర్స్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. 15 రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 32 జట్లు పాల్గొన్నాయి. శనివారం జరిగిన ఫైనల్స్‌లో లక్ష్మీపురం జట్టు రన్నరప్‌గా నిలిచింది. తపన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి వెంకట్రావు, పొన్నూరు శంకర్ గౌడ్, పెనుబోయిన రమేష్, అమరేశ్వరరావు, పెద్దిశెట్టి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

భీమడోలు: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని 45 ప్రభుత్వ పాఠశాలలను ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ, ఈవోఆర్డీ ముత్తయ్య, ఎంఈవో ఏపీఎస్ఎస్ భాస్కర్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు చేసారు. పోలసానిపల్లి- 1, 2, పూళ్ల -1,2,3 పాఠశాలలను వారు ఆకస్మిక తనిఖీ చేసారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసారు. విద్యార్థుల హాజరు నమోదు చేసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. నాడు–నేడు నిధులు, వినియోగంపై ఆరా తీసారు. భీమడోలు ఉన్నత పాఠశాలకు చెందిన 70 మంది డ్రాప్‌వుట్స్‌ను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని హెచ్‌ఎం బి.శ్రీనివాసరావును ఎంఈవో ఏపీఎస్ఎస్ భాస్కర్‌కుమార్ కోరారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సింహాద్రి, హెచ్‌ఎంలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండి: రొయ్యల ట్రే మెడపై పడి ఒక కూలీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కథనం ప్రకారం.. గణపవరం మండలం కేశవరానికి చెందిన నల్లి కుటుంబరావు(59) ఈ నెల 13న ఉండి మండలం కోలమూరుకు చెందిన కూనపరాజు రామచంద్రరాజు చెరువు వద్ద రొయ్యల తొట్టె మెడపై జారిపడి గాయపడ్డాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కుటుంబరావు మృతి చెందినట్టు అతని కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కె.గంగాధరరావు తెలిపారు.

అర్హులకు పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

భీమడోలు: సంక్షేమ పథకాలు అర్హుల చెంతకే చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు- 3 సచివాలయం వద్ద శనివారం సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్షా పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు అధికారం కోసం అనేక హామీలిచ్చి గద్దె నెక్కిన తర్వాత ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. సీఎం జగనన్న విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ యాత్రలు చేస్తున్నారన్నారని విమర్శించారు. వలంటీర్లపై పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. 756 ధ్రువీకరణ పత్రాలను వాసుబాబు చేతుల మీదుగా దరఖాస్తుదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ పి.విజయరాజు, ఏడీఏ పి.ఉషారాజకుమారి, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సనస్, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, , మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామకార్యదర్శి ఎస్.ఠాగూర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు సొసైటీ డైరెక్టర్లు సవలం నాని, కిలపర్తి భాస్కరరావు, పోలసానిపల్లి, కోడూరుపాడు సర్పంచులు షేక్ రహీమాబేగం హసేనా, మానుకొండ నాగేశ్వరరావు, నాయకులు సుతాపల్లి ప్రసాద్, చెరుకూరి మధు, చిలపర్తి రామారాయుడు, మద్దాల అప్పారావు, అల్తి శ్రీనువాస్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



భీమడోలులో రేషన్‌కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలు ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

రైతు సంక్షేమానికి ప్రాధాన్యత

భీమడోలు: రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులో రూ.21.80లక్షల నిధులతో నిర్మించిన భీమడోలు-2 రైతు భరోసా కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పాలిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విత్తనం నుంచి పంట ఉత్పత్తుల విక్రయం వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందన్నారు. రైతులు సాగు హక్కు పత్రాలను వాసుబాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. అనంతరం మొక్కలు నాటారు.

వలంటీర్లకు వందనం

ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న వలంటీర్లు



దారపురెడ్డి జ్యోతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు (ఫైల్)

ఉంగుటూరు: ప్రజలకు మెరుగైన సేవలందించడమే పరమావధిగా వలంటీర్లు పనిచేస్తున్నారు. ఉత్తమ సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రభుత్వం ఏటా వారికి అవార్డులు, నగదు ప్రోత్సాహకం అందిస్తోంది. సీతారామపురం వలంటీర్ దారపురెడ్డి జ్యోతి తన క్లస్టర్ పరిధిలోని అల్లు రమణ అనారోగ్యంతో విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని తెలుసుకుని అక్కడికి సొంత ఖర్చులతో వెళ్లి పెన్షన్ అందించారు. పొరుగు గ్రామాల్లో ఉన్న రోగుల వద్దకు శ్రమ అనుకోకుండా జ్యోతి వెళ్లి ప్రభుత్వ సేవలందిస్తోంది. కరోనా కష్టకాలంలో తన పరిధిలోని వారికి మాస్కులు పంపిణీ చేసి జాగ్రత్తలు తెలియజేయడం, బస్సుల్లో ఆసుపత్రికి పంపడం వంటి పనులు జ్యోతి నిర్వర్తించింది. దాంతో ఆమెను పలువురు అభినందించారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్యే వాసుబాబు అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు.

వలంటీర్లను అవమానిస్తే సహించం



దళితులను, వలంటీర్లను అవమానపరిచి వారి మనోభావాలను దెబ్బతీస్తే సహించబోమని సరైన సమయంలో ధీటుగా సమాధానం చెబుతాం. రాష్ట్రంలో దళితులు, వలంటీర్లు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఎంత మంది ఉన్నారో గణాంకాలు తెలుసుకోకుండా వాస్తవాలు విస్మరించి అవమానించడం పవన్‌కల్యాణ్ అహంకారానికి నిదర్శనం. గతంలో కులాలను కించపరిచిన వారు ఇళ్లకు పరిమితమైన సంగతి పవన్‌కళ్యాణ్, పచ్చపార్టీ నేతలు గుర్తు తెచ్చుకోవాలి. అహంకారంతో ప్రవర్తిస్తే ఫలితం అనుభవించక తప్పదు.

– కనికెళ్ళ మురళీకృష్ణ, మానవహక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

పెదవేగి : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైన బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచిందని తహసీల్దార్ ఎస్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవేగి మండలం విజయరాయిలో శుక్రవారం రాత్రి విద్యుదాఘాతంతో చిలిముంత శ్రీనివాసరావు, చిలిముంత సుబ్బారావుకు చెందిన రేకుల షెడ్డు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో ఎటువంటి ప్రాణ, పశువు నష్టం జరగలేదని, సుమారు రూ. 50 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 5వేలు ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం, 5 కిలోల కందిపప్పు, 2 కిలోల పంచదార అందించారు. అనంతరం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, స్థానిక బొమ్మారెడ్డి చంద్రారెడ్డి, లేగల శివ, గొట్టాపు నాగేంద్ర(బుజ్జి) ఆర్థిక సాయాన్ని అందించారు.

సంక్షేమ పాలనతో ప్రజల జీవితాల్లో వెలుగులు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- పెదనిండ్రకొలనులో గడపగడపకు మన ప్రభుత్వం



పెదనిండ్రకొలనులో వృద్ధురాలికి పథకాల లబ్ధి పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్ననాటి నుంచి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం పెదనిండ్రకొలను గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. నేటితో నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 182వ రోజుకు చేరుకుందని వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. పేద ప్రజల జీవితాల్లో మరిన్ని మార్పులు తీసుకు వచ్చేందుకే అన్ని వర్గాలకు పథకాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. సుమారు 120 గడపల వరకూ వెళ్లి కరపత్రాలు అందించి వారు ప్రభుత్వం తరుపున పొందుతున్న ఆర్థిక సహకారం, సేవలను ఎమ్మెల్యే వాసుబాబు వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిదారులందరూ ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, పార్టీ నేతలు వేగేశ్న సుబ్బరాజు, అల్లాడి అబ్బులు, పుప్పాల సుబ్బారావు, చినిమిల్లి శ్రీను, విప్పర్తి మధు, నక్కా రామకృష్ణ, దాసరి సురేష్, కద్దాల నాగేశ్వరరావు, ఆవాల రాంబాబు, కొడవర్తి కృష్ణ, బెవర రాము, నిమ్మల బాబూరావు, కోడే ఆంజనేయులు తదితురులున్నారు.

ఏయూ పీజీలో ప్రవేశానికి 16 మందికి అర్హత



పీజీలో ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

గణపవరం: గణపవరంలోని చింతలపాటి మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ మూడో సంవత్సరం పూర్తిచేసిన 16 మంది విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హత పొందారని ప్రిన్సిపల్ పి.నిర్మల కుమారి తెలిపారు. శనివారం విజేతలను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. జూన్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఉన్నత విద్యలో ప్రవేశం కోసం నిర్వహించిన పీజీ సెట్ ప్రవేశ పరీక్షల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. పీజీ ప్రవేశానికి అర్హత పొందిన వారు శనివారం ప్రిన్సిపల్, అధ్యాపకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పరీక్షలో జి.సంధ్య గణితం సబ్జెక్టులో యూనివర్సిటీస్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

చిన్నారులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

భీమడోలు: ప్రణాళికాబద్ధంగా చదుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంపీడీవో సీహెచ్ పద్మావతి అన్నారు. భీమడోలులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో శుక్రవారం రాత్రి ఎంపీడీవో హాస్టల్ రాత్రి బస చేసారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, ఆనంద నిలయం హాస్టళ్లల్లో చదువుకుంటున్న బాలికలతో మమేకమయ్యారు. మెనూ అమలుపై ఆరాతీశారు. శనివారం తెల్లవారుజామున స్టడీ అవర్స్ నిర్వహణ తీరును పరిశీలించారు. వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం చిన్నారులకు అల్పాహారాన్ని దగ్గరుండి వడ్డించారు. హాస్టల్ వార్డెన్లకు తగు సూచనలందించారు.

క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం

గణపవరం: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం మండలం చిలకంపాడు, అర్ధవరంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్ధవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల ప్రధాన సర్టిఫికెట్లను ఈ కార్యక్రమంలో ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురికి వివిధ రకాల సర్టిఫికెట్లు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, సర్పంచ్‌లు గాతల సుజాత, చుక్కా అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు దత్తాడి సుభాష్, పెచ్చెట్టి వెంకటనారాయణ, మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో జ్యోతిర్మయి, ఉప తహసీల్దార్ సన్యాసిరావు, పార్టీ నాయకులు మారిశెట్టి అబ్బులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



అర్ధవరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



సానిగూడెంలో ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి కృపావరం, తదితరులు

జగనన్న సురక్షలో విస్తృత సేవలు

దెందులూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న విస్తృత సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తద్వారా సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని దెందులూరు మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ఎస్ కృపావరం అన్నారు. శనివారం సానిగూడెంలో సర్పంచ్ శనపల్లి రామకృష్ణ (విష్ణు) అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామానికి సంబంధించి 156 ధ్రువీకరణ పత్రాలను ప్రత్యేకాధికారి కృపావరం, తహసీల్దార్ ఎస్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ లక్ష్మి, సర్పంచ్ విష్ణు, వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శులు చల్లా మేరీరాజు, కట్టా ఏసుబాబు, మహిళా నేత శనిపల్లి విజయలక్ష్మి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అందజేశారు. అనంతరం సచివాలయ ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు.

శ్మశానాలకు భూమి కేటాయింపు హర్షణీయం

దెందులూరు: ప్రతి గ్రామంలో శ్మశానాలకు ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుని ఆమోదించడం గొప్ప సంస్కరణ అని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరి హక్కును, భద్రతను కాపాడే గొప్ప సంస్కరణవాది అని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల శేఖర్, దెందులూరు మండల వైఎస్సార్ సీపీ నేత నిట్టా గంగరాజు అన్నారు. శనివారం జోగన్నపాలెంల నేతలు మాట్లాడుతూ శ్మశానాలకు ప్రభుత్వం భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. అన్ని గ్రామాల్లో, అన్ని కులాల శ్మశానాలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శప్రాయమన్నారు.శ్మశానాల స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కులాల తరపున శ్మశానాలకు స్థలాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తేరా ఆనంద్, శేఖర్, గంగరాజు హర్షం వ్యక్తం చేశారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు



కూరపాటి కృష్ణారావు (ఫైల్)

పెదవేగి : ఓ వృద్ధుడు రెండు రోజులుగా కనబడటం లేదని పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పెదవేగి ఎస్సై ఎం లక్ష్మణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం బాపిరాజుగూడెం శివారు రామచంద్రపురానికి చెందిన కూరపాటి కృష్ణారావు(65) ఈనెల 13 నుంచి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. తెలుపు రంగు జుట్టుతో 5 అడుగుల ఎత్తుకంటే ఎక్కువ ఉంటారని, ఎడమ కాలు కొంచెం వంకరగా కనిపిస్తుందని దీనిపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఈ వ్యక్తి కనిపించిన వారు పెదవేగి ఎస్సై సెల్: 9440796638 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

గురుకుల పాఠశాలలో ఆర్డీవో బస



విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఆర్డీవో పెంచల కిషోర్

పెదవేగి : పెదవేగి అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నతోద్యోగులుగా, డాక్టర్లు, ఇంజనీర్లుగా స్థిరపడ్డారని వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఏలూరు ఆర్డీవో పెంచల్ కిషోర్ దిశా నిర్దేశం చేశారు. ఆర్డీవో శుక్రవారం రాత్రి పెదవేగి అంబేడ్కర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులతో పాటు హాస్టల్‌లోనే నిద్ర చేశారు. పెదవేగి తహసీల్దార్ ఎస్ నాగరాజు ఆర్డీవోతో పాటు హాస్టల్‌లో బస చేశారు. మెనూ వివరాలను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య పరిస్థితులను, సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆర్డీవో శనివారం ఉదయం అల్పాహారాన్ని తీసుకున్నారు.

సత్యవోలు– వడ్డిగూడెం రహదారి నిర్మాణ పనుల పరిశీలన



సత్యవోలులో రహదారిపై అధికారులతో చర్చిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: పీఎంజీఎస్‌వై పథకంలో రూ.4.33 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు పరిశీలించారు. శనివారం పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలూనాయక్‌తో కలిసి ఆమె పరిశీలించారు. పీఎంజీఎస్‌వై పథకంలో సత్యవోలు– వడ్డిగూడెం రహదారి రూ.4.9 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు జనవరి 2024 నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇరువైపులా కాలువ ఉండటంతో ఆధునిక ఎఫ్‌డీఆర్ సాంకేతికతతో రోడ్డుకు నిర్మాణం చేసేందుకు ఏర్పాట్లును పరిశీలిస్తున్నట్లు చెప్పారు. సత్యవోలులో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ చంద్ర బాస్కరరెడ్డి, ఇఇ రమణ మూర్తి, డీఈ లీలా మోహన్, సురేష్, స్థానికులు వైకుంటపు ధనంజయ్, పాల్గొన్నారు.

పెదపాడు: పేద ప్రజలకు 11రకాల ధ్రువపత్రాలు అందించి తద్వారా సంక్షేమ పథకాలు వర్తింపచేసేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు జగనన్న సురక్ష పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. సచివాలయం ఆవరణలో కొబ్బరి మొక్కలను నాటారు. జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గ్రామసచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీ, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, డీవీ సుబ్బారావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆధార్ నమోదు

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ బాలసదనంలోని చిన్నారులకు ఆధార్ నమోదు చేయడం అవసరమని దెందులూరు మండల బాలసదనం సూపరింటెండెంట్ సరోజిని అన్నారు. శనివారం దెందులూరు ప్రభుత్వ బాలసదనంలో ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభించారు. 3 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఆధార్ ప్రక్రియ పూర్తి చేశారు. నివేదికను పెదపాడు సీడీపీఓ ఏ.విజయలక్ష్మి జిల్లా అధికారులకు అందజేయడం జరుగుతుందని సూపరింటెండెంట్ సరోజిని అన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

దెందులూరు: స్థానిక గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఏలూరు డీఎల్‌పీఓ కేపీ చంద్రశేఖర్ విచారణ ప్రారంభించారు. దెందులూరుకి చెందిన చిలికి శేఖర్ స్థానిక పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విచారణ నిర్వహించాలని, జగనన్నకు చెబుదాం, 1902 స్పందనలో ఫిర్యాదు చేశారు. మొదటి విడత మండల అధికారులు నోటీసులు ఇవ్వకుండా విచారణ చేయకుండా ఫిర్యాదును క్లోజ్ చేయడంతో ఈ విషయాన్ని ఫిర్యాదుదారుడు జిల్లా అధికారులకు తెలియజేశారు. నిధుల దుర్వినియోగంపై విచారణ చేయకుండా క్లోజ్ చేయడంపై గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నేతలు, అధికారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రెండోసారి 1902లో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణ చేయాలని ఆదేశించారు. నూతనంగా డీపీఓగా బాధ్యతలు చేపట్టిన తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆదేశాలతో విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ నాలుగైదు రోజులు విచారణ సమయం పడుతుందని అన్నారు. సర్పంచ్ తోట ఏసమ్మ, గ్రామ కార్యదర్శి జీ.యహోషువా ఉన్నారు.

కూచింపూడి హాస్టల్లో ఎంపీడీఓ బస

పెదవేగి : కూచింపూడి ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో శుక్రవారం రాత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఇష్టపడి చదవాలని విద్యార్థులతో అన్నారు. అనంతరం ఎంపీడీవో వసతి గృహంలోనే విద్యార్థుల మధ్య హాస్టల్ బస చేశారు.